# సత్య తెలంగాణ

ప్రజా గొంతుక-తెలుగు దినపత్రిక



గుజ్జ సత్యం
ఎం.కాం.,బి.ఎల్.ఐఎస్‌సి.,పీజీడీసీఏ
చీఫ్ ఎడిటర్ : సత్యతెలంగాణ

ప్రచురణ : హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 143 | ఎడిటర్ : గుజ్జ సత్యం | గురువారం, ఆగస్టు,13, 2026 | పేజీలు : 4 | వెల : రూ. 5 /-





# సత్య తెలంగాణ

ప్రజా గొంతుక-తెలుగు దినపత్రిక



గుజ్జ సత్యం
ఎం.కాం.,బి.ఎల్.ఐఎస్‌సి.,పీజీడీసీఏ
చీఫ్ ఎడిటర్ : సత్యతెలంగాణ

ప్రచురణ : హైదరాబాద్ | సంపుటి : 2 సంచిక : 143 | ఎడిటర్ : గుజ్జ సత్యం | గురువారం, ఆగస్టు,13, 2026 | పేజీలు : 4 | వెల : రూ. 5 /-





## తెలంగాణ ఓటర్ల జాబితా సవరణలో కీలక పరిణామం

### ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ చెల్లదన్న ఎన్నికల సంఘం

**హైదరాబాద్,ఆగస్టు,12, (సత్య తెలంగాణ) :** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియలో భాగంగా, 'ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్'ను గుర్తింపు పత్రంగా అంగీకరించబోమని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) స్పష్టం చేసింది. ఈ సర్టిఫికెట్ల జారీపై గత కొంతకాలంగా నెలకొన్న గందరగోళానికి ఈసీఐ తాజా ప్రకటనతో తెరపడింది. రేషన్ కార్డు (ఆహార భద్రత కార్డు) డేటా ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేస్తున్న ఈ సర్టిఫికెట్, రేషన్ కార్డుతో సమానమని ఎన్నికల సంఘం తన వివరణలో పేర్కొంది. ఓటర్ల పరిశీలన ప్రక్రియలో రేషన్ కార్డును ధ్రువీకరణ పత్రంగా పరిగణించనందున, ఈ సర్టిఫికెట్‌ను కూడా అంగీకరించలేమని తేల్చి చెప్పింది. మీసేవ కేంద్రాల ద్వారా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్లను జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జులై 25న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కుటుంబ యజమాని, సభ్యుల పేర్లు, వయసు, చిరునామా, ఆధార్ వివరాలతో కూడిన ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్‌ను ఓటర్ల జాబితా సవరణలో ఉపయోగించుకోవచ్చని తొలుత ప్రచారం జరిగింది.

# డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు



## మిల్లర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం - డిఫాల్టర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి

### పౌరసరఫరాల శాఖ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఆగస్ట్12, (సత్య తెలంగాణ) :** సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు.

బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు.

అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళాసంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గో దాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓనోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## మహారాష్ట్ర సిఎస్‌తో సంజయ్ జాజు భేటీ

### తెలంగాణ అభివృద్ధి తదితర అంశాలపై చర్చ



**హైదరాబాద్,ఆగస్ట్12, (సత్య తెలంగాణ) :** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బుధవారం ముంబైలో మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రభుత్వంఅమలు చేస్తున్న వివిధ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు,రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి ప్రగతి, 'రైజింగ్ తెలంగాణ?2047' విజన్ తదితర అంశాలను వివరించారు. తెలంగాణ-మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఉన్న సత్సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, పరస్పర సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై ఇరువురు చర్చించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎండిసి.ఎస్. శెట్టిను ముంబైలోకలిశారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి,పెట్టుబడులకుఉన్నఅవకాశాలు, రైజింగ్‌తెలంగాణ 2047' లక్ష్యాలు తదితర అంశా లను ఆయన ఎస్‌బీఐ సీఎండీకి వివరించారు.

# కాంగ్రెస్ హత్యా రాజకీయాలు

### వెంకటేశం హత్య కేసులో కాంగ్రెస్ చోటామోటా నాయకులను అరెస్టు చేశారు: కేటీఆర్



**సిరిసిల్ల, ఆగస్టు 12, (సత్య తెలంగాణ) :** కాంగ్రెస్ హత్యా రాజకీయాలు చేస్తోం దని, వెంకటేశం హత్య కేసులో కాంగ్రెస్ చోటామోటానాయకులను అరెస్టు చేశారని, వారు పాత్రధారులని, అసలు సూత్రధారులను వదిలి పెట్టబోమని, సమగ్ర దర్యాప్తు జరిపి ఘటన వెనుక ఉన్న బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా సరే వెలుగులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పోలీసులను కోరారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తారక రామానగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం ఇటీవల హత్యకు గురయ్యాడు. ఆ కుటుంబాన్ని కేటీఆర్ పరా మర్శించి భరోసా కల్పించారు. వెంకటేశం కూతురు ప్రసన్న పేరుతో రూ 3 లక్షలబాండ్, కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రస న్న చదువు బాధ్యతలను తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ హత్య ఘటనను రాజకీయ కోణంలో చూడ కుండా, ఒక కుటుంబానికి జరిగిన అన్యాయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని పోలీసు అధికారులను కోరారు. ఇందులో రాజకీయా లు అవసరంలేదని, దీని వెనుక ఎంత పెద్దవాళ్లున్నా వారిని బయటకు తీసుకురా వాలని, బాధితకుటుంబానికిన్యాయం చేయాలని కోరారు. వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణ లను కూడా ప్రస్తావిస్తూ, ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు. వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు వదిలిపెట్టబోమని, నేరం వెనుక ఎవరు ఉన్నారు.. కుట్ర చేసింది ఎవరు.. నేరానికి పాల్పడింది ఎవరు అనే విషయాలను పూర్తిగా బయటకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

### కళ్యాణలక్ష్మి,షాదీముబారక్‌లకు

# హైకోర్టు బ్రేకులు..!

## పథకాలు నిలిపివేత




**హైదరాబాద్,ఆగస్టు 12, (సత్య తెలంగాణ)** తెలంగాణ రాష్ట్రంలో పేద వర్గాల మహిళల వివాహాల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక 'కల్యాణలక్ష్మి', 'షాదీముబారక్' పథకాల అమలుపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. శాసనసభలో ఎలాంటి చట్టబద్ధత కల్పించకుండా, కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని పంపిణీ చేయడం రాజ్యాంగ విరుద్ధమంటూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఎలాంటి చట్టపరమైన ఆమోదం లేకుండా జీవోల ద్వారా తెచ్చిన పథకాలకు నిధులు వెచ్చించడం చెల్లదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో గతంలోనే వివరణ ఇస్తూ కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించినప్పటికీ, నాలుగు వారాల గడువు ముగిసినా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడాన్ని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నత న్యాయస్థానం, ఈ పథకాల అమలును నిలిపివేస్తూ స్టే విధిస్తూనే, తదుపరి విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గంజాయి వినియోగం..




## ఈగల్ దాడుల్లో 17 మంది విద్యార్థులకు పాజిటివ్

### హెచ్సీయూలో గంజాయి వినియోగిస్తున్నారనే పక్కా సమాచారంతో దాడులు

- తనిఖీల్లో 17 మంది విద్యార్థులకు పాజిటివ్
- గ్రాము గంజాయి రూ.500కు విక్రయిస్తున్న పెడ్లర్లు...

**హైదరాబాద్,ఆగస్టు,12, (సత్య తెలంగాణ) :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణం లో మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై తెలంగాణ 'ఈగల్' టీమ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించారు. క్యాంపస్ లోపల గంజాయి వినియోగిస్తున్నారనే పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన అధికా రులు, అనుమానితులైన పలువురు విద్యార్థులకు క్షేత్రస్థాయిలో డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏకంగా 17 మంది విద్యార్థులకు గంజాయి పాజిటివ్‌గా నిర్ధారణ కావడం తీవ్ర కలకలం రేపింది. ఈ తనిఖీల క్రమంలో వర్సిటీలో అక్రమంగా మత్తుపదార్థాలు సరఫరా చేస్తున్న ఒక ప్రధాన డ్రగ్ పెడ్లర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మీరు కొంచెం మారారు...

### మోదీతో ఖర్గే సరదా వ్యాఖ్య...

- సుప్రియా సూలే కుమార్తె వివాహ రిసెప్షన్‌లో అరుదైన దృశ్యం
- ప్రధాని మోదీ, కాంగ్రెస్ నేతల మధ్య సరదా సంభాషణ
- రాజకీయాలకు అతీతంగా నేతల మధ్య కనిపించిన స్నేహపూర్వక వాతావరణం



**న్యూఢిల్లీ,ఆగస్టు,12, (సత్య తెలంగాణ) :** రాజకీయాల్లో నిత్యం విమర్శలు, ప్రతివిమర్శలతో తలపడే అగ్ర నేతలు, ఒకే వేదికపై ఆత్మీయంగా పలకరించుకోవడం అందరినీ ఆకట్టుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీల మధ్య చోటుచేసుకున్న ఓ సరదా సంభాషణకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే కుమార్తె రేవతి సూలే వివాహ రిసెప్షన్ ఇటీవల ఢిల్లీలో ఘనంగా జరిగింది. శరద్ పవార్ నివాసంలో నిర్వహించిన ఈ వేడుకకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కరచాలనంచేయడంతో పాటు, ప్రియాంక గాంధీని "ఎలా ఉన్నారు?" అని ఆత్మీయంగా పలకరించారు. "నేను బాగున్నాను సర్, మీరు ఎలా ఉన్నారు" అనిప్రియాంక గాంధీ అడగడంతో, నేను ఎప్పటిలాగే ఉన్నాను అని ప్రధాని మోదీ అన్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేజోక్యం చేసుకుంటూ,ప్రధాని మోదీని ఉద్దేశించి "ఆప్ థోడాసాబదల్‌గయేహో" (మీరుమునుపటి కంటే కొంచెం మారారు)అనిచిరునవ్వుతో వ్యాఖ్యానించారు. దీనికి మో దీ ఆశ్చర్యపోతూ "అవునా?"అనిబదులిచ్చి, ఖర్గే భుజంపై చేయి వేసి నవ్వారు. వీరి మధ్య జరిగిన ఈ ఆసక్తికర సంభాషణను చూసి రాహుల్ గాంధీ కూడా నవ్వడం వీడియోలో కనిపిస్తోంది. సుప్రియాసూలే కుమార్తె రేవతి, నాగ్‌పూర్‌కు చెందిన పారిశ్రామికవేత్త సారాంగ్ లఖానీల వివాహం ఈఏడాదిజూన్‌లో ముంబైలో జరిగింది. తాజా గా ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఈ రిసెప్షన్‌కు కేంద్ర హోంమ oత్రి అమిత్ షా, సోనియా గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు హాజర య్యారు.

### కర్ణాటకలో గుట్కా, పాన్‌మసాలాపై...

# ఒక ఏడాది నిషేధం




**బెంగుళూరు,ఆగస్టు,12, (సత్య తెలంగాణ) :** కర్ణాటక ప్రభుత్వం గుట్కా, పొగాకు లేదా నికోటిన్ ఉన్న పాన్‌మసాలా తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, అమ్మకాలపై ఒక ఏడాది పాటు రాష్ట్రవ్యాప్త నిషేధం విధించింది. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఫుడ్ సేఫ్టీ కమిషనరేట్ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం 2006, సంబంధిత రెగ్యులేషన్ల కింద ఈ నిషేధం అమలులోకి వచ్చింది. పొగాకు లేదా నికోటిన్ ఉన్న గుట్కా, పాన్‌మసాలా మాత్రమే కాకుండా... ఏ పేరుతో అయినా అమ్ముతున్న ఇలాంటి ఉత్పత్తులు, ప్యాక్డ్ లేదా అన్‌ప్యాక్డ్ ఉత్పత్తులపై కూడా ఈ నిషేధం వర్తిస్తుంది.

- ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయం తీసుకున్న కర్ణాటక ప్రభుత్వం
- ఉత్తర్వులు జారీ చేసిన ఫుడ్ సేఫ్టీ కమిషనరేట్
- రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

# జంతర్ మంతర్ లో జర్నలిస్టుల ధర్నాకు కేంద్రం స్పందన

## టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై చర్యలు ప్రారంభం - ప్రెస్ కౌన్సిల్‌కు కేంద్ర సమాచార,ప్రసారాల శాఖ లేఖ



**హైదరాబాద్, ఆగస్టు 12(సత్య తెలంగాణ):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జూలై 27న ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో నిర్వహించిన జర్నలిస్టుల ధర్నా పై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా అనంతరం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన వినతిపత్రం పై చర్యలు ప్రారంభమయ్యాయి. జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత,చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై టీడబ్ల్యూజేఎఫ్ ప్రధానమంత్రి కార్యాలయానికి వినతిపత్రం సమర్పించింది. ఈవినతి పత్రంలో అక్రెడేటెడ్ జర్నలిస్టులకు 50 శాతం రైల్వే ఛార్జీ రాయితీ, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ పునరుద్ధరణ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యకు చట్టపరమైన పరిష్కారం, స్వతంత్ర నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించడం/సవరణలు చేయడం, జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం, ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా ఉద్యోగులకు రక్షణ, కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు, జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం తదితర డిమాండ్లను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

ఈవినతిపై **PMOPG/D/2026/0139147** నంబరుతో జూలై 28న ఫిర్యాదు నమోదు కాగా, సంబంధిత అంశాన్ని పరిశీలించేందుకు మీడియా యూనిట్ సెల్--Iకి బదిలీ చేసినట్లు రిజిస్ట్రేషన్ వివరాల్లో నమోదైంది. మరో కీలక పరిణామంగా, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నుంచి 2026 ఆగస్టు 8న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కార్యదర్శికి అధికారిక లేఖ జారీ అయింది.

టీడబ్ల్యూజేఎఫ్ తరఫున సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సమర్పించిన ఫిర్యాదు ను ప్రస్తావిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, సేవా పరిస్థితులు, చట్టపరమైన రక్షణ, సామాజిక భద్రత, కార్మిక హక్కులకు సంబంధించిన అంశాలపై తగిన చర్యలు తీసుకుని, ఫిర్యాదును వీలైనంత త్వరగా పరిష్కరించాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను కేంద్ర మంత్రిత్వ శాఖ కోరింది. తమ విజ్ఞప్తి మేరకు రైల్వే రాయితీ విషయం పై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి కూడా స్పందించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖ రాశారు.కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు.

# జాతీయ పతాకం దేశ గౌరవానికి ప్రతీక



**హైదరాబాద్, ఆగస్టు 12(సత్య తెలంగాణ):** దేశ స్వాంతంత్ర్య దినోత్సవ వేడులకు ఓ పండుగలా జరుపుకోవాలని, స్వాతంత్ర్య స్ఫూర్తి రెపరెపలాడాలని జైన్ ఆచార్య పూజ్య శ్రీవిమల్ సాగర్ సురిశ్వర్ జీమహారాజ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్'లో భాగంగా చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేసి దేశభక్తిని చాటుకోవాలనిఆయన పిలుపునిచ్చారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320పశు సంక్షేమ అభియాన్ జిల్లా చైర్మన్ ప్రేమ్చంద్ మునోద్, ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దార్ ఫౌండేషన్ ట్రస్టీ రిదీష్ జాగిర్దార్ జైన్, ఆల్ ఇండియా జైన్ మైనారిటీ ఫెడరేషన్, భారతీయ ప్రాణిమిత్ర సంఘ్ ప్రతినిధులు ఆధ్వర్యంలో కాచిగూడలో ప్రజలకు జాతీయ జెండాలను అందజేశారు. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ పతాకం దేశ గౌరవానికి ప్రతీక అనిఅన్నారు. త్రివర్ణ పతాకం ప్రాముఖ్యత, దాని పట్ల ప్రతి పౌరుడు చూపాల్సిన గౌరవం, దేశభక్తి భావనను వివరించారు. ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాన్నిపెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముకేష్ చౌహాన్, రాజ్నారాయణ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# 80 శాతం తగ్గిన గులాబీ విరాళాలు




**హైదరాబాద్, (సత్య తెలంగాణ) :** తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఏడీఆర్ రిపోర్ట్ ప్రకారం.. ఆ పార్టీ ఫండ్స్ ఏకంగా 82 శాతం పడిపోయాయి. గతంలో రూ. 85 కోట్లు పొందిన బీఆర్ఎస్‌కు రూ.15 కోట్లకు పడిపోయింది. మరోవైపు.. ఎంఐఎం పార్టీ కూడా విరాళాలను సున్నాగా ప్రకటించింది. అంతేకాకుండా.. ఈ 2 పార్టీలు తమ విరాళాల నివేదికలను ఎన్నికల కమిషన్‌కు గడువు దాటిన తర్వాతే సమర్పించాయని నివేదిక స్పష్టం చేసింది.తెలంగాణ ఏర్పడిన తర్వాత దాదాపు 10 ఏళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కి అధికారాన్ని కోల్పోయిన తర్వాత తీవ్ర ఆర్థిక ఎదురుదెబ్బ తగిలింది. విరాళాల సమీకరణలో బీఆర్ఎస్ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. పొలిటికల్ ఫండింగ్ డిస్క్లోజర్స్‌పై 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) విడుదల చేసిన నివేదిక ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.20 వేల కంటే ఎక్కువ ఉన్న బీఆర్ఎస్ విరాళాలు గత ఏడాదితో పోలిస్తే ఏకంగా 82 శాతం క్షీణించాయి.2023-24 ఆర్థిక సంవత్సరంలో 8 మంది దాతల ద్వారా రూ. 85 కోట్ల విరాళాలు పొందిన బీఆర్ఎస్ పార్టీ.. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేవలం 4 దాతల ద్వారా రూ. 15 కోట్లు మాత్రమే రాబట్టగలిగింది. దేశవ్యాప్తంగా విశ్లేషించిన ప్రాంతీయ పార్టీలన్నింటిలోనూ అత్యధికంగా నికర రూపంలో రూ. 70 కోట్ల మేర విరాళాలు కోల్పోయిన పార్టీగా బీఆర్ఎస్ నిలిచింది. గతంలో రద్దైన ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ. 495 కోట్లు రాబట్టి తెలుగు రాష్ట్రాల పార్టీల్లోనే అత్యధిక నిధులు పొందిన పార్టీగా రికార్డు సృష్టించిన బీఆర్ఎస్‌కు.. అధికారం పోయిన తర్వాత విరాళాల ప్రవాహం మందగించడం గమనార్హం.తెలంగాణకు చెందిన మరొక ప్రముఖ ప్రాంతీయ పార్టీ ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఎంఐఎం పార్టీ 2024-25 సంవత్సరానికి గాను రూ.20 వేల కంటే ఎక్కువ ఉన్న విరాళాలను సున్నాగా ప్రకటించింది.

# వివాదాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే



**అదిలాబాద్, :** కొన్ని పత్రికల్లో ప్రచురితమైన అవినీతి , అక్రమాల కథనాలను మంచిర్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తీవ్రంగా ఖండించారు. తన వ్యక్తిత్వ హననానికి, రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొందరు రాజకీయ ప్రత్యర్థులు కుట్రపూరితంగా ఈ తప్పుడు ప్రచారాన్ని నడిపిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో గానీ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గానీ తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని.. ఇసుక, భూముల వ్యాపారాలకు ఎప్పుడూ దూరంగానే ఉన్నానని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా తనపై అసత్య కథనాలు రాస్తున్న వ్యక్తులు, సంబంధిత పత్రికలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ప్రధానంగా ప్రచారంలో ఉన్న రూ. 450 కోట్ల బ్యాంక్ రుణాల వ్యవహారంపై ఎమ్మెల్యే పక్కా ఆధారాలతో క్లారిటీ ఇచ్చారు. 2009-10 కాలంలో సాయినాథ్ ప్రైవేట్ లిమిటెడ్, భాగ్యనగర్ హోటల్స్ పేర్లపై బ్యాంకులు రుణాలు మంజూరు చేశాయని, అవి తాను సొంతంగా సృష్టించిన పత్రాలు కావని తెలిపారు. 2014 నుంచి 2025 వరకు కంపెనీ ద్వారా వినియోగించిన మొత్తం నిధులు రూ. 109 కోట్ల 11 లక్షలు మాత్రమేనని, అన్ని బ్యాంకులు కూడా అదే మొత్తాన్ని ఎన్‌పీఏ గా గుర్తించాయని వివరించారు. ఒకవేళ రూ. 450 కోట్ల మేర మోసమే జరిగి ఉంటే బ్యాంకులు కేవలం రూ. 109 కోట్లకు ఆస్తులను ఎలా వేలం వేస్తాయని ఆయన ప్రశ్నించారు.రుణ చెల్లింపులకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ, 2014 నుంచి 2025 మధ్య కాలంలో బ్యాంకులకు ఇప్పటికే రూ. 44 కోట్ల 81 లక్షలు చెల్లించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆంధ్ర బ్యాంక్ ఖాతా ఎన్‌పీఏగా మారిన తర్వాత కూడా మరో రూ. 18 కోట్ల 72 లక్షలు చెల్లించామని, 2024 అక్టోబర్ 31 నుంచి నిరంతరంగా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. వ్యాపారంలో ఎదురైన ఒడుదొడుకులను ప్రస్తావిస్తూ.. యూఎస్ ట్రేడింగ్ మార్కెట్ తీవ్ర పతనం కావడం వల్ల తాను వ్యక్తిగతంగా రూ. 160 కోట్ల మేర భారీ నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందని, అయినప్పటికీ బాధ్యతాయుతంగా బ్యాంకు బకాయిలను తీరుస్తున్నట్లు చెప్పారు.తన సామాజిక, ప్రజా సేవలను గుర్తుచేస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా సొంత నిధులతో 15 పాఠశాలలను నిర్మించి విద్యారంగానికి సహాయపడ్డానని ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. తనపై ఆరోపణలు చేస్తున్న నాయకులు ధైర్యముంటే ఎక్కడైనా బహిరంగ చర్చకు రావాలని, తాను పూర్తి ఆధారాలతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. అవసరమైతే ఈ వ్యవహారంపై నిజానిర్ధారణ కమిటీ వేసినా, కమిటీ ముందుకు వచ్చి అన్ని పత్రాలు, సాక్ష్యాధారాలు సమర్పించేందుకు తాను వెనుకాడేది లేదని ప్రకటించారు. రాష్ట్ర కేబినెట్ విస్తరణలో తన పేరు మంత్రి పదవి రేసులోకి వచ్చిన ప్రతిసారీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొందరు స్వపక్ష, విపక్ష నేతలు కావాలనే ఇటువంటి కుట్రలకు తెరలేపుతున్నారని ఎమ్మెల్యే తీవ్ర ఆరోపణలు చేశారు. గత పదేళ్లపాటు తీవ్ర ప్రతికూల పరిస్థితులలో, ప్రతిపక్షంలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పోరాడిన తనపై ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడం తీవ్ర బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ రాజకీయ కుట్రల వెనుక ఉన్న అసలు సూత్రధారుల జాతకాలు బయటపడతాయని, నిజా నిజాలు త్వరలోనే ప్రజల ముందుకు వస్తాయని ప్రకటించారు.

# ప్రకాష్ గౌడ్ ఫ్యామిలీ వార్



**హైదరాబాద్, (సత్య తెలంగాణ) :** రాజేంద్రనగర్ రాజకీయం వేడెక్కింది. అధికారం, కుటుంబ బంధాలు, వ్యక్తిగత వివాహ నిర్ణయాలు కలగలిసి ఒక సంచలనాత్మక పొలిటికల్ డ్రామాకు తెరలేపాయి. నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు సొంత ఇంట్లోనే ఊహించని సవాలు ఎదురైంది. ఆయన కుమారుడు సంతోష్ గౌడ్ నేరుగా తండ్రిపైనే తీవ్రస్థాయిలో తిరుగుబాటు బావుటా ఎగరవేసి, మీడియా ముందుకు రావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రజాప్రతినిధిగా అధికార పీఠంపై ఉన్న తండ్రికి, తన ప్రేమ వివాహానికి రక్షణ కోరుతున్న కుమారుడికి నడుమ సాగుతున్న ఈ పోరు ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ వివాదానికి మూలం సంతోష్ గౌడ్ ప్రేమ వివాహ నిర్ణయమే. రూపా రెడ్డి కుమార్తెను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నప్పటి నుంచి కుటుంబంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కేవలం వివాహాన్ని అడ్డుకోవడమే కాకుండా, తమకు మద్దతుగా నిలిచిన వారిపై భౌతిక దాడులు చేయిస్తున్నారని సంతోష్ నేరుగా ఎమ్మెల్యేపైనే సంచలన ఆరోపణలు చేశారు. ఇటీవల మణికొండలోని రూపా రెడ్డి నివాసంలో అపరిచిత వ్యక్తులు ప్రవేశించి సృష్టించిన అలజడి వెనుక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హస్తం ఉందని, అంతర్గత ఆస్తి తగాదాలు, మనస్పర్థలే ఈ దాడులకు కారణమని ఆయన స్పష్టం చేశారు.అధికార వర్గాల ఒత్తిడి, పోలీసుల వైఖరిపై కూడా సంతోష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాణభయంతో అత్యవసరంగా డయల్-100 ద్వారా రక్షణ కోరినప్పటికీ, నార్సింగ్ పోలీసులు స్పందించిన తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి రాజకీయాధికారానికి పోలీసులు తలొగ్గారని, బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి, రివర్స్‌లో తమపైనే అక్రమ కేసులు బనాయించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. నిజాలు బయటపెట్టినందుకు తమ ప్రాణాలకు మరింత ముప్పు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.అటు బాధితురాలు రూపా రెడ్డి సైతం ఇది ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారం జరుగుతున్న రాజకీయ కుట్ర అని పేర్కొన్నారు. తమను జైలుకు పంపించేందుకు ఎమ్మెల్యే వర్గం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని, ప్రశాంతంగా జీవించే తమ కుటుంబానికి పోలీసు ఉన్నతాధికారులు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ఈ డ్రామాలో ఊహించని మలుపుగా రూపారెడ్డిని పోలీసులు చిట్టీల పేరుతో మోసాలకు పాల్పడ్డారనే కేసులో అరెస్టు చేయడం స్థానికంగా మరింత ఉత్కంఠను పెంచింది. ఇది పోలీసులపై వచ్చిన ఆరోపణల కవర్-అప్ చర్యనా లేక పాత కేసుల అమలులో భాగమా అనే చర్చ మొదలైంది.మరోవైపు ఈ సంచలన ఆరోపణలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శైలి వ్యూహాత్మకంగా ఉంది. వాడెవడో తనకు తెలియదని, ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన సింపుల్ గా కొట్టి పారేశారు. సొంత కుమారుడి గుర్తింపునే ప్రశ్నించేలా వ్యాఖ్యానించడం ద్వారా ఈ వివాదం తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నించారా లేక సరైన సమయంలో పూర్తిస్థాయి సమాధానం చెప్పేందుకు సమయం తీసుకుంటున్నారా అనే కోణంలో విశ్లేషకులు భావిస్తున్నారు.మొత్తానికి రాజేంద్రనగర్ శాసనసభ్యుడి కుటుంబంలో రగులుకున్న ఈ నిప్పు, ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా రాజకీయంగా పెద్ద దుమారాన్నే రేపుతోంది. అధికార బలం, కుటుంబ అంతర్గత వివాదాలు, పోలీసు వ్యవస్థ తీరు కలగలిసిన ఈ ఎపిసోడ్ రాబోయే రోజుల్లో ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

# కాక్రోచ్ కు నిధులెలా వస్తున్నాయ్...




**న్యూఢిల్లీ, :** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) గురించి రోజువారీగా కొత్త వివరాలు బయటకు వస్తున్నాయి. పార్టీ నాయకత్వం, దాని వ్యూహాలు, వెనుక ఉన్న శక్తులు, అసలు ప్రణాళిక ఏమిటి అన్న అంశాలపై అనేక సందేహాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ నాయకుల వ్యక్తిగత జీవితాలు, ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఉద్యమాలు నడిపే వారు సమాజానికి జవాబుదారులుగా ఉండాలని ఆశించే సందర్భంలో, వారి స్వంత నేపథ్యాలపై స్పష్టత లేకపోవడం చర్చకు దారితీస్తోంది.సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే గురించి అనేక ప్రశ్నలు వస్తున్నాయి. ఆయన తండ్రి మహారాష్ట్ర ప్రభుత్వ విభాగంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేస్తూ, నెలకు సుమారు 50 వేల నుంచి 60 వేల రూపాయల వేతనం పొందుతున్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ శంభాజీనగర్‌లో ఉన్న ఆయన భవనం రెండు కోట్ల రూపాయలకు పైగా విలువైనదిగా అంచనా. ఆ ఇంట్లోని సదుపాయాలు, అక్కడ జరిగిన సమావేశాల్లో మద్యం సరఫరా విధానం, పెద్ద ఎత్తున కార్యకర్తల రాకపోకలు వంటి వివరాలు చూస్తే, ఆదాయానికి తగిన జీవనస్థాయి లేదన్న సందేహం ఏర్పడుతోంది.అభిజిత్ అమెరికాలో చదువు, కోర్సు, సహచరులు, విశ్వవిద్యాలయం గురించి స్పష్టమైన సమాధానాలు ఇవ్వడం లేదు. ప్రశ్నలు వచ్చినప్పుడు "సమయం వచ్చినప్పుడు చెబుతాను" అని దాటవేస్తున్నారు. జార్ఖండ్ ఉద్యమానికి మద్దతు ఇవ్వలేనని జ్వరం కారణంగా చెప్పిన మరుసటి రోజే మహారాష్ట్రలో సమావేశం నిర్వహించి కోక్ తాగిన వివరాలు కూడా అసమతుల్యతను చూపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిధుల మూలం ఏమిటి, కుటుంబ ఆదాయంతో ఇంతటి జీవనశైలి ఎలా సాధ్యమవుతుంది అన్న ప్రశ్నలు సహజంగా తలెత్తుతున్నాయి.ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ నాయకురాలు నేహా బోరా 26 రోజుల పాటు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఆమె వయసు 29, గత 15 ఏళ్లుగా ఇంటికి దూరంగా ఉన్నట్లు తెలిపారు. అంటే కౌమార దశ నుంచే వామపక్ష ఉద్యమాల్లో చురుకుగా ఉన్నట్లు అర్థం. అయితే చదువు, ఫీజులు, నిర్వహణ ఖర్చులు ఎవరు భరిస్తున్నారు, ఎలా జీవిస్తున్నారు అన్న విషయాల్లో స్పష్టత లేదు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత ఆమె చేసిన నృత్యం, 20 నిమిషాల పాటు అనర్గళంగా మాట్లాడిన విధానం చూస్తే, దీర్ఘకాల నిరాహార దీక్ష చేసిన వ్యక్తి శారీరక స్థితికి సరిపోని ఉత్సాహం కనిపించిం ది. ఇలాంటి వైరుధ్యాలు ప్రజల్లో అనుమానాలను పెంచుతున్నాయి.

# కేబినెట్ ప్రక్షాళన కు లైన్ క్లియర్



**హైదరాబాద్, :** తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయింది. అయినా ఇప్పటికీ పూర్తిస్థాయిలో కేబినెట్ కొలువుదీరలేదు. రెండు స్థానాలు ఇంకా ఖాళీగానే ఉన్నాయి. వీటిని ఎప్పుడు భర్తీ చేస్తారా.. అనే ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. ఈ నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై అడుగులు ముందుకు పడుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. కొంతకాలంగా క్యాబినెట్‌ను పూర్తిస్థాయిలో పునర్వ్యవస్థీకరిస్తారనే ప్రచారం జరిగింది. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానం ఒక సురక్షితమైన మధ్యేమార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. అసంతృప్తులకు తావివ్వకుండా, కేవలం ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులను మాత్రమే భర్తీ చేసి ప్రస్తుతానికి రాజకీయాన్ని చల్లబరిచేందుకు ఏఐసీసీ సిద్ధమైంది. వారం, పది రోజుల్లో, అంటే ఈ నెల 14వ తేదీ తర్వాత చిన్నపాటి విస్తరణపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.జులైలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ నేరుగా రంగంలోకి దిగి రాష్ట్రంలోని పలువురు మంత్రులతో వరుసగా వ్యక్తిగత సమావేశాలు నిర్వహించారు. శాఖల పనితీరు, ప్రభుత్వంపై వస్తున్న విమర్శలు, నాయకుల మధ్య సమన్వయం, వివిధ పోర్ట్‌ఫోలియోలకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై ఆమె ఒక సమగ్ర నివేదికను రూపొందించారు. ఈ సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అధిష్టానం, ప్రస్తుత దశలో సమూల మార్పులు చేపడితే ఎదురయ్యే ముప్పును ముందే ఊహించింది.

# భారత్, ఫ్రాన్స్ రఫేల్ డీల్



**న్యూఢిల్లీ, :** భారత ఎయిర్‌ఫోర్స్ యుద్ధ విమానాల కొరతను తీర్చడానికి ఫ్రాన్స్ సమర్పించిన రూ.3.25 లక్షల కోట్ల రఫేల్ ప్రతిపాదన కేవలం కొనుగోలు ఒప్పందం మాత్రమే కాదు. ఇది మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర భారత్ దిశగా ముఖ్యమైన అడుగు. 114 జెట్లలో 94 దేశంలోనే తయారు చేస్తామని ఫ్రాన్స్ తెలిపింది. దీంతో టెక్నాలజీ బదిలీ, స్థానిక ఉత్పత్తి, పరిశ్రమలకు భారీ అవకాశాలు కలుగుతాయి.ఫ్రాన్స్ ప్రతిపాదన ప్రకారం మొత్తం 114 రఫేల్ జెట్లలో 94 భారత్‌లోనే ఉత్పత్తి అవుతాయి. కొన్ని విమానాలు ఫ్లై?అవే కండిషన్‌లో వస్తాయి, మిగతావి దేశీయ భాగస్వామ్యంతో తయారవుతాయి. ఇది గత రఫేల్ ఒప్పందాలకు భిన్నంగా, మొట్టమొదటిసారి రఫేల్‌ను ఫ్రాన్స్ వెలుపల పెద్ద ఎత్తున తయారు చేయబోతోంది. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఎయిర్‌ఫ్రేమ్, ఇంజిన్లు, అవయోనిక్స్‌లో స్థానిక కంటెంట్ 60 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల భారత్ స్వయంప్రతిపత్తి పెరుగుతుంది, భవిష్యత్తులో సొంత యుద్ధ విమానాల అభివృద్ధికి అనుభవం లభిస్తుంది.ఈ ఒప్పందం ఆమోదమైతే భారతీయ కంపెనీలకు దాదాపు రూ.1.6 లక్షల కోట్ల వ్యాపారం వస్తుందని అంచనా. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, లార్సెన్ ? టూబ్రో వంటి సంస్థలు ఎయిర్‌ఫ్రేమ్, ఇంజిన్ అసెంబ్లీ, అవయోనిక్స్, ఆయుధాల ఇంటిగ్రేషన్‌లో పాల్గొంటాయి. ఫ్రెంచ్ కంపెనీలు డసాల్ట్, సఫ్రాన్, థేల్స్, ఎంబీడీఏ భారత భాగస్వాములతో కలిసి పనిచేస్తాయి. ఇది ఏరోస్పేస్ సప్లై చైన్‌ను బలోపేతం చేసి, ఉపాధి సృష్టి, నైపుణ్య అభివృద్ధికి దోహదం చేస్తుంది.

Editor, Printar, Publishar and Owned by Gujja Sathyam, 105/A Pavani Kamal Building Opp.SBI ,Gunfoundry, Hyderabad, Telangana 01. Cell. 9248018435